04-11-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - పావనులుగా అయి గతి-సద్గతులకు యోగ్యులుగా అవ్వండి, పతిత ఆత్మలు గతి-సద్గతులకు యోగ్యులు కారు, అనంతమైన తండ్రి మిమ్మల్ని అనంతమైన యోగ్యులుగా తయారుచేస్తారు"

ప్రశ్న:- పితావ్రత అని ఎవరిని అంటారు? వారి ముఖ్యమైన గుర్తులు వినిపించండి?

జవాబు:- ఎవరైతే తండ్రి శ్రీమతంపై పూర్తిగా నడుచుకుంటారో, అశరీరులుగా అయ్యే అభ్యాసాన్ని చేస్తారో, అవ్యభిచారి స్మృతిలో ఉంటారో వారు పితావ్రతలు, అటువంటి సుపుత్రులైన పిల్లలే ప్రతి విషయాన్ని ధారణ చేయగలుగుతారు. వారికి సేవ గురించిన ఆలోచనలు సదా నడుస్తూ ఉంటాయి. వారి బుద్ధి రూపీ పాత్ర పవిత్రంగా అవుతూ ఉంటుంది. వారు ఎప్పుడూ విడిచిపెట్టి వెళ్ళలేరు.

పాట:- నాకు ఆధారాన్ని ఇచ్చేవారు... (ముఝ్ కో సహారా దేనే వాలే...)

ఓం శాంతి. పిల్లలు నంబరువారు పురుషార్థానుసారంగా కృతజ్ఞతలు తెలియజేస్తారు. అందరూ ఒకే విధంగా కృతజ్ఞతలు తెలియజేయరు, ఎవరైతే మంచి నిశ్చయబుద్ధి కలవారిగా ఉంటారో మరియు ఎవరైతే తండ్రి సేవలో హృదయపూర్వకంగా, ప్రాణప్రదంగా మరియు ప్రేమగా ఉపస్థితులై ఉంటారో, వారే లోలోపల కృతజ్ఞతలు తెలియజేస్తారు - బాబా, ఇదంతా మీ అద్భుతము, మాకైతే ఏమీ తెలిసేది కాదు, మేము మిమ్మల్ని కలుసుకునేందుకు యోగ్యులుగా లేము అని. అది నిజమే, మాయ అందరినీ అయోగ్యులుగా చేసేసింది. స్వర్గానికి యోగ్యులుగా ఎవరు తయారుచేస్తారు మరియు నరకానికి యోగ్యులుగా ఎవరు తయారుచేస్తారు అన్నది వారికి తెలియనే తెలియదు. వారు అనుకుంటారు - గతి మరియు సద్గతి, రెండింటికీ యోగ్యులుగా తయారుచేసేది తండ్రే. నిజానికి అక్కడికి వెళ్ళేందుకు ఎవరూ యోగ్యులుగా లేరు. వారు స్వయము కూడా - మేము పతితులుగా ఉన్నాము, ఈ ప్రపంచమే పతితముగా ఉంది అని అంటారు. సాధు-సన్యాసులు మొదలైనవారెవ్వరికీ తండ్రి గురించి తెలియదు. ఇప్పుడు తండ్రి పిల్లలైన మీకు తమ పరిచయాన్ని ఇచ్చారు. తండ్రే వచ్చి పరిచయాన్ని ఇవ్వాల్సి ఉంటుంది అన్న నియమము కూడా ఉంది. ఇక్కడికే వచ్చి యోగ్యులుగా తయారుచేయాలి, పావనులుగా తయారుచేయాలి. ఒకవేళ అక్కడ కూర్చొనే పావనంగా తయారుచేయగలిగితే అసలు ఇంత అయోగ్యులుగా ఎందుకు అవుతారు?

పిల్లలైన మీలో కూడా నంబరువారు పురుషార్థానుసారంగానే నిశ్చయబుద్ధి ఉంది. తండ్రి పరిచయాన్ని ఎలా ఇవ్వాలి - ఈ తెలివి కూడా ఉండాలి. శివాయ నమః అని కూడా తప్పకుండా ఉంటుంది. ఆ మాత-పితయే ఉన్నతోన్నతమైనవారు. బ్రహ్మా, విష్ణు, శంకరులు రచన. వారిని రచించేవారు తప్పకుండా తండ్రే అయి ఉంటారు. అలాగే తల్లి కూడా ఉండాలి. అందరికీ గాడ్ ఫాదర్ అయితే తప్పకుండా ఒక్కరే. నిరాకారుడినే గాడ్ అని అంటారు. రచయిత సదా ఒక్కరే ఉంటారు. మొట్టమొదటైతే భగవంతుని పరిచయాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. ఈ పరిచయాన్ని యుక్తియుక్తంగా ఎలా ఇవ్వాలి అన్నది కూడా అర్థం చేసుకోవాలి. భగవంతుడే జ్ఞానసాగరుడు, వారే వచ్చి రాజయోగాన్ని నేర్పించారు. ఆ భగవంతుడు ఎవరు? మొదట భగవంతుని పరిచయాన్ని ఇవ్వాలి. తండ్రి కూడా నిరాకారుడే, ఆత్మ కూడా నిరాకారియే. ఆ నిరాకారుడైన తండ్రి వచ్చి పిల్లలకు వారసత్వాన్ని ఇస్తారు. ఎవరో ఒకరి ద్వారానైతే అర్థం చేయిస్తారు కదా. లేకపోతే రాజులకే రాజులుగా ఎలా తయారుచేసారు? సత్యయుగీ రాజ్యాన్ని ఎవరు స్థాపన చేసారు? స్వర్గ రచయిత ఎవరు? తప్పకుండా స్వర్గ స్థాపకుడైన తండ్రియే కదా. వారు నిరాకారుడై ఉండాలి. మొట్టమొదట తండ్రి పరిచయాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. శ్రీకృష్ణుడిని మరియు బ్రహ్మా, విష్ణు, శంకరులను తండ్రి అని అనరు. వారినైతే రచించడం జరుగుతుంది. సూక్ష్మవతనంలోని వారిని కూడా రచించడం జరుగుతుంది, వారు కూడా రచనయే అన్నప్పుడు మరి స్థూలవతనంలోని వారిని భగవంతుడు అని ఎలా అనగలరు? దేవతాయ నమః అని మహిమ చేస్తారు, మరొకటి శివాయ నమః, ఈ విషయమే ముఖ్యమైనది. ఇప్పుడు ప్రదర్శనీలోనైతే ఘుడియ-ఘుడియ ఒకే విషయాన్ని అర్థం చేయించరు. ఇక్కడైతే ప్రతి ఒక్కరికి మంచి రీతిలో అర్థం చేయించాల్సి ఉంటుంది. నిశ్చయాన్ని ఏర్పరచవలసి ఉంటుంది. ఎవరు వచ్చినా సరే వారికి మొట్టమొదట ఇలా చెప్పాలి - మీరు వచ్చినట్లయితే మీకు తండ్రి సాక్షాత్కారాన్ని చేయిస్తాము, తండ్రి ద్వారానే మీకు వారసత్వము లభించనున్నది, తండ్రియే గీతలో రాజయోగాన్ని నేర్పించారు, శ్రీకృష్ణుడు నేర్పించలేదు, గీతా భగవంతుడు తండ్రియే. ఇది నంబరువన్ విషయము. శ్రీకృష్ణ భగవానువాచ కాదు. రుద్ర భగవానువాచ లేక సోమనాథ భగవానువాచ, శివ భగవానువాచ అని అంటారు. ప్రతి మనిషి జీవిత గాథ ఎవరిది

వారిదే. ఒకరిది మరొకరితో కలవదు. కావున ఎవరు వచ్చినా సరే మొట్టమొదట ఈ విషయంపై అర్థం చేయించాలి. ఇది అర్థం చేయించాల్సిన ముఖ్యమైన విషయము. పరమపిత పరమాత్ముని కర్తవ్యం ఇది. వారు తండ్రి, మీరు కొడుకు. వారు హెవెన్లీ గాడ్ ఫాదర్, మీరు హెవెన్లీ ప్రిన్స్. ఈ విషయాలను పూర్తిగా స్పష్టం చేసి అర్థం చేయించాలి. ముఖ్యమైనది గీత, దాని ఆధారంగానే ఇతర శాస్త్రాలు ఉన్నాయి. స్వరశాస్త్రమయి శిరోమణి భగవద్గీత. మీరు శాస్త్రాలు, వేదాలు మొదలైనవాటిని నమ్ముతారా? అని మనుష్యులు అడుగుతారు. అరే, ప్రతి ఒక్కరూ తమ ధర్మశాస్త్రాన్ని నమ్ముతారు. అన్ని శాస్త్రాలను ఏమైనా నమ్ముతారా. అన్ని శాస్త్రాలు తప్పకుండా ఉన్నాయి, కానీ శాస్త్రాలను తెలుసుకోవడం కన్నా ముందు ఏ తండ్రి నుండైతే వారసత్వం లభించనున్నదో ఆ తండ్రిని తెలుసుకోవడం ముఖ్యము. వారసత్వము శాస్త్రాల ద్వారా లభించదు, వారసత్వము తండ్రి ద్వారా లభిస్తుంది. తండ్రి ఏ జ్ఞానాన్ని అయితే ఇస్తారో, వారసత్వాన్ని ఇస్తారో, దాని పుస్తకము తయారై ఉంది. మొట్టమొదట గీత గురించి ప్రస్తావన తీసుకోవాల్సి ఉంటుంది. గీతా భగవంతుడు ఎవరు? అందులోనే రాజయోగం యొక్క విషయము వస్తుంది. రాజయోగము తప్పకుండా కొత్త ప్రపంచం కొరకే ఉంటుంది. భగవంతుడు వచ్చి పతితులుగా అయితే చేయరు. వారైతే పావన మహారాజులుగా తయారుచేస్తారు. మొట్టమొదట తండ్రి పరిచయాన్ని ఇచ్చి ఈ విధంగా వ్రాయించుకోండి - మీరు మా తండ్రి అని తప్పకుండా నాకు నిశ్చయం ఉంది. మొట్టమొదట - శివాయ నమః, నీవే తల్లివి తండ్రివి... అన్నది అర్థం చేయించాలి. మహిమ కూడా ఆ తండ్రికే ఉంది. భగవంతుడు భక్తి ఫలాన్ని కూడా ఇక్కడికి వచ్చే ఇవ్వాలి. భక్తి ఫలము ఏమిటి, ఇది మీరు అర్థం చేసుకున్నారు. ఎవరైతే ఎంతో భక్తి చేసారో, వారికే ఫలము లభిస్తుంది. ఈ విషయాలు ఏ శాస్త్రాలలోనూ లేవు. మీలో కూడా నంబరువారు పురుషార్థానుసారంగా తెలుసు. మీ అనంతమైన తల్లి-తండ్రి వారేనని అర్థం చేయించడం జరిగింది. జగదాంబ, జగత్పితలు కూడా మహిమ చేయబడతారు. ఆడమ్ మరియు ఈవ్ ను మనుష్యులుగా భావిస్తారు. ఈవ్ ను తల్లి అని అంటారు. నిజానికి ఈవ్ ఎవరు అన్నది ఎవ్వరికీ తెలియదు. తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. ఎవరూ వెంటనే అయితే అర్థం చేసుకోలేరు. చదువులో సమయం పడుతుంది. చదువుతూ-చదువుతూ బ్యారిస్టరుగా అవుతారు. లక్ష్యము-ఉద్దేశ్యము తప్పకుండా ఉన్నాయి, దేవతలుగా అవ్వాలంటే మొట్టమొదట తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. నీవే తల్లివి, తండ్రివి... అని గానం కూడా చేస్తారు, మరొక వైపు పతిత-పావనా రండి అని పిలుస్తారు. మరి పతిత ప్రపంచము మరియు పావన ప్రపంచము అని దేనిని అంటారు, కలియుగము ఇప్పుడింకా 40,000 సంవత్సరాలు ఉంటుందా ఏమిటి? అచ్ఛా, పావనంగా తయారుచేసేవారైతే ఆ తండ్రి ఒక్కరే కదా. స్వర్గ స్థాపన చేసేవారు గాడ్ ఫాదర్, శ్రీకృష్ణుడు కాదు, అతను వారసత్వాన్ని తీసుకున్నారు. శ్రీకృష్ణుడు స్వర్గానికి యువరాజు మరియు శివబాబా స్వర్గ రచయిత. అతను రచన, మొదటి యువరాజు. ఇది కూడా స్పష్టం చేసి పెద్ద-పెద్ద అక్షరాలలో వ్రాయాలి, అప్పుడు మీకు అర్థం చేయించడం సహజమవుతుంది, రచయిత మరియు రచన గురించి తెలుస్తుంది. రచయితయే నాలెడ్జ్ ఫుల్. వారే రాజయోగాన్ని నేర్పిస్తారు. వారు ఏమీ రాజు కారు, వారు రాజయోగాన్ని నేర్పించి రాజులకే రాజులుగా తయారుచేస్తారు. భగవంతుడు రాజయోగాన్ని నేర్పించారు, శ్రీకృష్ణుడు రాజ్య పదవిని పొందారు, అతనే పోగొట్టుకున్నారు, మళ్ళీ అతనే పొందనున్నారు. చిత్రాల ద్వారా చాలా బాగా అర్థం చేయించవచ్చు. తండ్రి కర్తవ్యము గురించి తప్పకుండా తెలియాలి. శ్రీకృష్ణుని పేరు వేయడంతో భారత్ గవ్వతుల్యంగా అయిపోయింది. శివబాబాను తెలుసుకోవడం ద్వారా భారత్ వజ్రతుల్యంగా తయారవుతుంది. కానీ, మీరు మా తండ్రి అని బుద్ధిలో కూర్చున్నప్పుడే అలా తయారవుతుంది. తండ్రే మొట్టమొదట కొత్త స్వర్గ ప్రపంచాన్ని రచించారు. ఇప్పుడిది పాత ప్రపంచము. గీతలో రాజయోగము గురించి ఉంది. విదేశీయులు కూడా రాజయోగాన్ని నేర్చుకోవాలని కోరుకుంటారు. గీత ద్వారానే నేర్చుకున్నారు. తండ్రి ఎవరు? అనేది ఇప్పుడు మీరు తెలుసుకున్నారు, ఈ విషయాన్ని ఇతరులకు కూడా అర్థం చేయించేందుకు ప్రయత్నిస్తారు. వారు సర్వవ్యాపి కాదు. ఒకవేళ సర్వవ్యాపి అయినట్లయితే మరి రాజయోగాన్ని ఎలా నేర్పించగలరు? ఈ పొరపాటు గురించి ఎంతో ఆలోచన నడవాలి. ఎవరైతే సేవలో తత్పరులై ఉంటారో, వారికే ఆలోచనలు నడుస్తాయి. ఎప్పుడైతే తండ్రి శ్రీమతంపై నడుస్తారో, అశరీరి భవగా, మన్మనాభవగా అవుతారో, పతివ్రతలుగా మరియు పితావ్రతలుగా అవుతారో అనగా సుపుత్రులుగా అవుతారో, అప్పుడే ధారణ జరుగుతుంది.

తండ్రి ఆజ్ఞను ఇస్తున్నారు - ఎంత వీలైతే అంత స్మృతిని పెంచుతూ ఉండండి. దేహాభిమానంలోకి రావడంతో మీరు స్మృతి కూడా చేయరు, బుద్ధి కూడా పవిత్రంగా అవ్వదు. పులి పాల కొరకు బంగారు పాత్ర కావాలి అని అంటారు. ఇందులో కూడా పితావ్రత పాత్ర కావాలి. అవ్యభిచారి పితావ్రతలు చాలా కొద్దిమందే ఉన్నారు. కొందరికైతే అసలేమీ తెలియదు, చిన్నపిల్లల వలె ఉన్నారు. ఇక్కడే కూర్చున్నారు, కానీ ఏమీ అర్థం చేసుకోరు. ఏ విధంగానైతే పిల్లలకు బాల్యంలోనే వివాహం చేస్తారు కదా. పిల్లలను ఒడిలోకి తీసుకొని వివాహం చేస్తారు. ఒకరికొకరు స్నేహితులుగా ఉంటే, చాలా ప్రేమ ఉన్నట్లయితే వెంటనే వివాహం చేస్తారు, ఇది కూడా అటువంటిదే. నిశ్చితార్థం జరిగింది కానీ ఏమీ అర్థం

చేసుకోరు. మేము మమ్మా-బాబాకు చెందినవారిగా అయ్యాము, వారి నుండి వారసత్వాన్ని తీసుకోవాలి అనేది ఏమీ తెలియదు. ఇది ఆశ్చర్యము కదా. 5-6 సంవత్సరాలు ఉండి కూడా తండ్రిని లేక పతిని వదిలి వెళ్ళిపోతారు. మాయ అంతగా విసిగిస్తుంది.

కావున మొట్టమొదట శివాయ నమః అని వినిపించాలి. బ్రహ్మ, విష్ణు, శంకరులకు కూడా వీరే రచయిత. జ్ఞానసాగరుడు ఈ శివుడే. కావున ఇప్పుడు ఏమి చేయాలి? త్రిమూర్తి చిత్రం పక్కన ఖాళీ ఉంది, అక్కడ - శివబాబా మరియు శ్రీకృష్ణుడు, ఇరువురి కర్తవ్యాలు వేర్వేరు అని వ్రాయాలి. ఎప్పుడైతే ఈ విషయాన్ని మొదట అర్థం చేయిస్తారో, అప్పుడు కపాటము తెరుచుకుంటుంది. ఈ చదువు భవిష్యత్తు కొరకు ఉంది, ఇటువంటి చదువు ఇంకేదీ ఉండదు. శాస్త్రాల ద్వారా ఈ అనుభవము కలగదు. మేము సత్యయుగ ఆది కొరకు చదువుకుంటున్నాము అని మీ బుద్ధిలో ఉంది. స్కూలు పూర్తవుతుంది మరియు మన ఫైనల్ పరీక్ష జరుగుతుంది. అప్పుడు వెళ్ళి రాజ్యం చేస్తారు. గీతను వినిపించేవారు ఇటువంటి విషయాలను అర్థం చేయించలేరు. మొదటైతే తండ్రిని తెలుసుకోవాలి. తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకోవాలి. తండ్రియే త్రికాలదర్శి, ప్రపంచంలో ఇంకే ఇతర మనుష్యులు త్రికాలదర్శులు కారు. వాస్తవానికి ఎవరైతే పూజ్యులుగా ఉన్నారో వారే మళ్ళీ పూజారులుగా అవుతారు. భక్తి కూడా మీరే చేసారు, ఇంకెవ్వరికీ తెలియదు. ఎవరైతే భక్తి చేసారో వారే మొదటి నంబరులో ఉన్నారు - బ్రహ్మ, ఆ తర్వాత బ్రహ్మ ముఖవంశావళులు. మళ్ళీ పూజ్యులుగా కూడా వారే అవుతారు. మొదటి నంబరులోని పూజ్యులే మళ్ళీ మొదటి నంబరులోని పూజారులుగా అయ్యారు, మళ్ళీ పూజ్యులుగా అవుతారు. భక్తి ఫలము కూడా మొదట వారికే లభిస్తుంది. బ్రాహ్మణులే చదువుకుని మళ్ళీ దేవతలుగా అవుతారు అని ఈ విధంగా ఎక్కడా వ్రాయబడి లేదు. వీరి ద్వారా జ్ఞాన బాణాలను వేయించేవారు ఇంకెవరో ఉన్నారు అని భీష్మ పితామహుడు మొదలైనవారికైతే ఇప్పుడు తెలిసింది కదా. ఏదో శక్తి ఉందనైతే తప్పకుండా అర్థం చేసుకుంటారు. ఇప్పుడు కూడా, వీరికి నేర్పించే శక్తి ఏదో ఉంది అని అంటారు.

వీరంతా నా పిల్లలు అని బాబా చూస్తారు. ఈ కనుల ద్వారానే చూస్తారు. ఏ విధంగానైతే పిత్రులకు శ్రాద్ధ భోజనాలు తినిపించేటప్పుడు ఆ ఆత్మ వస్తుంది, వీరు ఫలానావారు అని చూస్తుంది, తినేటప్పుడు కళ్ళు మొదలైనవన్నీ వారిలా మారిపోతాయి, అల్పకాలికంగా అద్దెకు తీసుకుంటారు. ఇలా భారత్ లోనే జరుగుతుంది. ప్రాచీన భారత్ లో మొట్టమొదట రాధే-కృష్ణులు ఉండేవారు. వారికి జన్మనిచ్చేవారు ఉన్నతమైనవారిగా లెక్కించబడరు ఎందుకంటే వారు తక్కువ పాస్ అయ్యారు కదా. శ్రీకృష్ణుడి నుండి మహిమ ప్రారంభమవుతుంది. రాధే-కృష్ణులు ఇరువురూ తమ-తమ రాజధానులలోకి వస్తారు. ఆ తల్లిదండ్రుల కన్నా పిల్లలకు ఎక్కువ పేరు ఉంది. ఇవి ఎంత అద్భుతమైన విషయాలు. గుప్తమైన సంతోషం ఉంటుంది. తండ్రి అంటారు, నేను సాధారణ తనువులోకే వస్తాను. ఇంతమంది మాతల గుంపును సంభాళించాలి కావుననే సాధారణ తనువును తీసుకున్నాను. ఇతని ద్వారా ఖర్చు అంతా నడుస్తూ వస్తుంది. ఇది శివబాబా భండారా. వారు అవినాశీ జ్ఞాన రత్నాల భోళా భండారీ మరియు దత్తత తీసుకోబడ్డ పిల్లలు ఉన్నారు, వారి యొక్క సంభాళన కూడా జరుగుతూ ఉంటుంది. ఇదైతే పిల్లలకే తెలుసు.

మొట్టమొదట ప్రారంభించినప్పుడు ఇలా చెప్పండి - శివ భగవానువాచ, వారు సర్వుల రచయిత మరి శ్రీకృష్ణుడిని జ్ఞానసాగరుడు, గాడ్ ఫాదర్ అని ఎలా అనగలరు? ఎంత స్పష్టంగా వ్రాయబడి ఉండాలంటే, చదవగానే బుద్ధిలో మంచి రీతిలో కూర్చుండిపోవాలి. కొందరికైతే అర్థం చేసుకోవడానికి 2-3 సంవత్సరాలు పడుతుంది. భగవంతుడు వచ్చి భక్తి ఫలాన్ని ఇవ్వాలి. బ్రహ్మ ద్వారా తండ్రి యజ్ఞాన్ని రచించారు. బ్రాహ్మణులను చదివించారు, బ్రాహ్మణుల నుండి దేవతలుగా తయారుచేసారు. మళ్ళీ కిందకు రావాల్సిందే. ఇది చాలా మంచి వివరణ. మొదట ఇది నిరూపించి చెప్పాలి - శ్రీకృష్ణుడు హెవెన్లీ ప్రిన్స్, అంతేకానీ హెవెన్లీ గాడ్ ఫాదర్ కాదు. సర్వవ్యాపి జ్ఞానం కారణంగా పూర్తిగా తమోప్రధానంగా అయిపోయారు. ఎవరైతే రాజ్యాధికారాన్ని ఇచ్చారో, వారిని మర్చిపోయారు. కల్ప-కల్పము బాబా రాజ్యాన్ని ఇస్తారు, మనము మళ్ళీ ఆ తండ్రిని మర్చిపోతాము. చాలా ఆశ్చర్యమనిపిస్తుంది. రోజంతా సంతోషంలో నాట్యం చేయాలి. బాబా మనల్ని విశ్వాధిపతులుగా తయారుచేస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అవ్యభిచారులుగా, పితావ్రతలుగా అయి ఉండాలి. స్మృతిని పెంచుతూ బుద్ధిని పవిత్రంగా తయారుచేసుకోవాలి.

2. తండ్రి పరిచయాన్ని యుక్తియుక్తంగా ఇచ్చేందుకు విధిని కనుక్కోవాలి. విచార సాగర మథనము చేసి అల్ఫ్ ను (భగవంతుడిని) నిరూపించాలి. నిశ్చయబుద్ధి కలవారిగా అయి సేవ చేయాలి.

వరదానము:- స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తనకు నిమిత్తులుగా అయ్యే శ్రేష్ఠ సేవాధారీ భవ

పిల్లలైన మీరు స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసే కాంట్రాక్టు తీసుకున్నారు. స్వ పరివర్తనయే విశ్వ పరివర్తనకు ఆధారము. స్వ పరివర్తన లేకుండా ఏ ఆత్మ వెనుక ఎంత కష్టపడినా కానీ, పరివర్తన అవ్వలేరు ఎందుకంటే ఈ రోజుల్లోని సమయములో కేవలం వినడంతో మారరు, చూడడంతో మారుతారు. ఎందరో బంధనాలు వేసేవారు కూడా జీవితం యొక్క పరివర్తనను చూసి మారిపోతారు. కావున చేసి చూపించడము, మారి చూపించడమే శ్రేష్ఠ సేవాధారులుగా అవ్వడము.

స్లోగన్:- సమయము, సంకల్పాలు మరియు మాటల యొక్క శక్తిని వేస్ట్ నుండి బెస్ట్ లోకి పరివర్తన చేసినట్లయితే శక్తిశాలిగా అవుతారు.